సత్యమూ అత్యున్నతమే..

(అనంత పద్మనాభ చతుర్దశి సందర్భంగా ఈ వ్యాసం)

మన పురాణ కథల్లో దేనిని చూసినా వాటిలో ధర్మాలు, విలువలు వాటికి పట్టం కట్టటం కనిపిస్తుంటుంది. కనిపిస్తుంటాయి. మనకు భాద్రపద శుక్ల చతుర్దశి ఒక పర్వం. ఆ రోజు అనంత పద్మనాభ వ్రతం చేసే సంప్రదాయం కూడా ఉంది. ఆ తిథి పర్వం ఎలా అయిందో తెలిపే కథలో సత్యం గురించిన చర్చ కూడా ఉంటుంది. ఆ పర్వంతో బాటు ఆ చర్చ గురించి కూడా క్లుప్తంగా తెలుసుకందాం.

యమునా నదీ తీరంలో మాత్ర అనే గ్రామం ఉండేది. ఆ గ్రామంలో ఒక వ్యక్తి వద్ద నందిని అనే గోవు ఉండేది. పచ్చిక బయళ్ళలో మేస్తున్న ఆ గోవుని ఒక పెద్దపులి వచ్చి తినబోయింది. గోవు దానిని ఆగమని తన దూడకు పాలిచ్చి వచ్చి పులికి ఆహారం అవుతానని తెలిపింది. అయితే దూడకు పాలిచ్చడానికి వెళ్లి వస్తానంటే ఎలా నమ్ముతాను అని పులి ముందుకు అడుగేసింది. దానికి గోవు ''అసత్యానికి పాల్పడితే పాపానికి గురవుతాను. ఇంటికి వచ్చిన అతిథిని నిరాశపరచిన వారికి, రోగ గ్రస్తులైన వృషభాలను కాడికి కట్టి హింసించిన వారికి వచ్చే పాపం నాకు వస్తుందని నాకు తెలుసు అంది. దానికి పులి '' నీ ప్రతిజ్ఞను నెరవేర్చుకోకపోతే, తీరని పాపానికి గురవుతావు. ఆ పై నిర్ణయం నీ విజ్ఞతకే వదలిపెడుతున్నాను'' అని గోవును వదలడానికి అంగీకరించింది''. దానితో గోవు ''పులి రాజా! నిజం చెప్పావు. నిన్ను వంచించి నేను బ్రతకగలనా? అది నాకు సాధ్యం కాదు. ఇతరులను మోసగిస్తామనుకునే వారు, తమను తాము మోసం చేసుకుంటారు. నా ప్రతిజ్ఞ సత్యం కావాలి. నేను వెళ్ళొస్తాన''ంది గోవు.

గోవు గోకులానికి వెళ్ళి దూడను చూచి విచారంతో మాట్లాడలేక కన్నీరు కారుస్తూ దూడతో, ''ఇది మను కలిసే చివరి రోజు. నీకు పాలిచ్చే అవకాశానికి ఇదే చివరి రోజు. ఆహారం అవటానికి పులికి మాటిచ్చి వచ్చాను'' అంది. అయితే దూడ ''అమ్మా నువ్వు లేక నేను అనాధనవుతాను. అనాధగా

బ్రతకలేను. నాకు దిక్కెవరు? పాలు తాగించేది ఎవరు? తల్లికి మించిన బంధుమిత్రులు ఎవరు? తల్లి కంటె మార్గదర్శి ఈ భూమిపై ఎవరున్నారు. తల్లే పోషించేది, తల్లి రక్ష, ఈ భూమి మీద మాత లేక శిశువు బ్రతకలేదు. భూమి మీద చెట్టుకు విత్తుయే జీవనాధారం. చిగురులే పువ్వులకి చిద్విలాసం. నా మాట విని నన్ను విడిచిపోకు. తోడుగా నన్ను నీవు తీసుకుపొమ్ము'' అంది. మళ్ళీ తల్లి ''పసివాళ్ళు ప్రాణం త్యాగం చేయకూడదు. తల్లి మాటలు వినడం పిల్లల కర్తవ్యం. అడవి, నది, చెరువు, వీటి మధ్య తిరిగేప్పుడు చాలా జాగ్రత్తగా ఉండు. తుంటరి గొడ్లతో తిరగకు. నలుగురిలోను పోట్లగిత్తవనిపించుకోకు, నీ మేత కోసం పంట పొలాలను నాశనం చేయవద్దు. మంద మధ్యలో ఉండు. తప్పు చేస్తే పతనం తప్పదు'' అని నీతులు చెప్పి దూడను నాలికతో రాసి తన మిత్రులకు అప్పగించి నేను వెళ్లి సత్యపాలన కోసం పులికి ఆహారమవుతానని చెప్పింది. ఆ మందలోని ఒక గోవు నందినితో ఇలా అంది. ''ఓ నందినీ! సత్యపాలన కోసం భయంకరమైన కష్టం కొనితెచ్చి పెట్టుకుంటున్నావు. సత్యంతో వంచించి క్రూరమృగాల నుంచి ఆత్మ రక్షణ చేసుకోవాలి. ప్రాణాపాయ సమయంలో ప్రమాణ వచనాలను మార్చవచ్చు. దానికి అసత్యపాతకం ఉండదని ఋషివాక్యం. ప్రాణ రక్షణ కోసం అబద్ధమాడినా దోషం లేదంటారు'' అంది. దానికి సమాధానంగా నందిని ''నీ మాట అసత్యం కాదు. కాని ఋషి వాక్యాన్ని స్వార్థం కోసం ఉపయోగించుకోకూడదు. తన ప్రాణ రక్షణ కోసం ఎవరూ అసత్యమాడకూడదు. గర్భవాసంలో ఉన్నప్పుడు జీవుడు ఏకాకి. మరణకాలంలోనూ ఏకాకి. దుఃఖం అనుభవించునప్పుడు కూడా ఏకాకే. లోకం సత్యంపైనే నిలబడుతుంది. సాగరం కూడా సత్య ధర్మాల కోసమే హద్దులు మీరదు. సత్యమే ఆధారం సర్వ జగతికి. బలి చక్రవర్తి ధరణిని హరికి దానం చేశాడు. హరిశ్చంద్రుడు భార్యాబిడ్డల్ని వదులుకున్నాడు. కాటికాపరి అయ్యాడు. సత్యహరిశ్చంద్రుడు అనిపించుకున్నాడు. కుంభ సంభవుడు మాట కోసం నిలబడ్డాడు. అంతేకాదు సత్యాన్ని విడిస్తే సర్వనాశనం అవుతాడు. సత్యమనే తీర్థంలో స్నానం చేస్తే జన్మ విముక్తులై పరమగతిని పొందుతారు. వేయి అశ్వమేధ యాగాలకు కన్న ఒక సత్య వాక్యం మేలన్నారు'' అంది. అది విన్నాక మిగతా గోవులు ''నందినీ నీవు సత్యం కోపం ప్రాణ త్యాగం చేస్తున్నావు. సురాసురులకు నమస్కారయోగ్యురాలివి. నీ సత్యధర్మాచరణ అనితర సాధ్యం. సత్యనిష్ఠతో ముల్లోకాల్లో ఏ వస్తువైనా పొందవచ్చు. నీ ధర్మం నిన్ను, నీదూడను కాపాడుతుంది. వెళ్ళిరా'' అన్నాయి. అనంతరం నందిని పులి వద్దకు వెళ్లి నిలబడింది. అదే సమయంలో దూడ కూడా వచ్చి వారి మధ్య నిలబడింది. ''పులిరాజా! సత్యశీలినై నా మాట ప్రకారం వచ్చేసాను. నా మాంసం తిని తృప్తిపడు. నీ దేహంలోని పంచ భూతాలను నా రక్తంతో తృప్తిపడనివ్వు. తర్వాత నా బిడ్డను కూడా తిపి సంతోషించు'' అంది. ఆశ్చర్యానందాలతో పులి, ''సాధు గోవు నందినీ నీకు స్వాగతం. సత్యశీలులకు అపకారమెన్నటికీ జరగదు. నీవు తిరిగి వస్తానని మాట ఇచ్చినా నాకు నమ్మకం కలగలేదు. సత్యపరీక్ష కోసమే నిన్ను వెళ్ళమన్నాను. నీవు తిరిగి వచ్చావు. సత్యాన్వేషణ ముగిసింది. నిన్ను నేను విడిచిపెడుతున్నాను. సత్యమే బ్రహ్మము. ధర్మానికి ఆధారం కూడా సత్యమే. సత్యం వల్లనే గోవులు క్షీరధారలు కురిపించి యజ్ఞంలో హవిస్సుకు యోగ్యమవుతున్నాయి. నీ మాటలు వింటుంటే నా కళ్ళెదుట దేవతలు సత్యదర్పణం ఉంచినట్లుంది. సత్యమార్గ దర్శనంతో నీ జీవితమే ధన్యమయింది.

కృతయుగంలో తపస్సు, త్రేతాయుగంలో జ్ఞానకర్మ, ద్వాపరయుగంలో యజ్ఞము శ్రేష్ఠమన్నారు. దానములన్నింటిలో అభయ దానం శ్రేష్ఠం. ఏనుగు అడుగుల్లో ఎవరి అడుగైనా ఇమిడిపోయినట్లు అహింసకు సమానమైన దానం కాని, తపస్సు కాని లేదు. అహింసలో సర్వం దాగి ఉంటాయి. నువ్వు మోక్షం పొందడం ద్వారా దుఃఖాన్ని దూరం చేసుకో. అదే నీకు శ్రేయస్కరం అంది గోవు.

ఇంతలో ఆకాశాన విష్ణుమూర్తి ప్రత్యక్షమై ''ఈ రోజు శుభదినం. పులికి కలిగిన ఆత్మజ్ఞానం ప్రజలందరికీ ఒక గుణ పాఠం కావాలి. సత్యవాక్పరిపాలన, అహింసా వ్రతాలు శ్రేష్ఠమైనవి. ఈ రోజు భాద్రపద శుక్ల చతుర్దశి. ఈ నాటి నుంచి ఈ రోజును అనంత పద్మనాభ చతుర్దశి అంటారు. ఇదొక వ్రతంగా చేసిన వారికి క్రూరమృగాల పీడ ఉండదు. సిరిసంపదలు కలిగి మోక్షం పొందుతారు. ఈ రోజున గో దానం, గోపూజ చేసే అధిక ఫలం పొందగలరు. దీనికి యమునా నది సాక్షి. ఈ వ్రతాంగాలు మూడు. అవి యమునా పూజ, అనంతుని పూజ, ప్రతిరసపూజ (స్థూలంగా రకరకాల రుచులు గల వంటకాల నివేదన). అనంతుడంటే ఆదిశేషుడు. మహావిష్ణువుకు పానుపుగా ఉంటూ భూమిని మోసేవాడు. అనంతుని ఎర్రటి తోరం ధరించాలి. దీనిని తోరణ బంధం అంటారు. తోరానికి పూజ చేసి పద్నాలుగు రకాల పిండివంటలతో బ్రాహ్మణునికి దానమివ్వాలి. ఇందలో పూరీలు, అప్పాలు ముఖ్యం. ఈ విధంగా పద్నాలుగు సంవత్సరాలు ఈ రోజున చేసి ఉద్యాపన చేయాలి. ఈ వ్రత విధానాన్ని శ్రీకృష్ణుడు ధర్మరాజుకి చెప్పాడు.

లక్ష్మణరేఖ గోపాలకృష్ణ
94930 53206

అనాదిగా స్త్రీకి రక్షణ లేదా?

ధర్మ సందేహాలు



రామాయణంలో సీత ఏడాది కాలం లంకలో ఉన్నా శీలం, ధర్మం సురక్షితంగా ఉన్నాయి, భారతంలో ద్రౌపదిని ముగ్గురు నిర్బంధింప చూసి అవమానాల పాలయ్యారు. సీత, ద్రౌపది కేశ పాశాలను పట్టుకున్నందుకే రెండు వంశాలు నాశనమయ్యాయి. 'కచ గ్రహణ క్షతాయుషః' అనగా కేశములు పట్టుకునుట వలన తగ్గిన ఆయుష్షు అని అర్థం. స్త్రీ కేశాలు పట్టుకుంటే ఆయుష్షు తరుగుతుందని భారత రామాయణాలు రుజువు చేశాయి. రామాయణ కాలంలో ఒక్క రావణాసురుడే. భారత కాలంలో దుశ్శాసనుడు, సైంధవుడు, కీచకుడు ముగ్గురయ్యారు. కానీ నేటి కలియుగంలో 80శాతం మంది కీచకులు, దుశ్శాసనులే. భారత వాఙ్మయంలో

స్త్రీకి ఇచ్చిన మహోన్నత స్థానం, గౌరవం, వందనం భారతం చదివితే అవగతమవుతుంది. విన్న కథలను, సంఘటనలను నేటి సన్నివేశాలతో పోల్చి ఊహించుకుంటే సనాతన ధర్మం, సంప్రదాయం మీద అవగాహన కుదరదు. సనాతన గ్రంథాలు చదివితే ధర్మ సక్షణ, స్వేచ్ఛ ఏమిటో తెలుస్తాయి. భారతీయ వాఙ్మయంలో స్త్రీని సామ్రాజ్ఞి అన్నారు. ఇంటికి మహారాణి భార్య, అతిథిని పిలవాలన్నా, నూతన కార్యం తలపెట్టాలన్నా భార్య అంగీకారం పొందిన తరువాతనే చేయాలి. మన పురాణాలలో ఎక్కడా స్త్రీని బానిసగా చూడలేదు, మహారాణిగానే చూశారు. నేటి కాలంలో కొందరు స్వార్థపరులు ఆచరిస్తున్నది వారి స్వార్థం కానీ శాస్త్రం కాదు.

- శ్రీమాన్ డాక్టర్ కందాడై రామానుజాచార్యులు...

కర్ణుడు

''సహజ కుండలుండు శౌర్యధుర్యుండు సమదీర్ణబాహుబలుఁడు కర్ణుఁడిందు గలడు వీనికెదురు కలఁడని యెన్నుమా ధర్మపుత్రు పాల ధరణినాథ''

కవచకుండలాల్ని కూడా ఇంద్రుడికి దానమిచ్చిన మహాదాత. పాండవులకు అసాధ్యుడన్నాడు.

''గాంగేయాదులు నీకడన్ నిలిచి వేడ్కంజూడఁగా సర్వ సే నాంగాంగంబుల మీద గాలియును జిట్టాడంగ నీకేను వీఁ కం గౌంతేయులఁదాఁకి తత్తనువులుగ్రస్సార బాణాలిఁగూ లం గోదండవిలాసముల్ మెఱయ లీలంబోర గ్రీడించెదన్''

అని మహోత్సాహంతో కర్ణుడు పలికాడు.

డా.సి హెచ్.బాబావలిరావు
హైదరాబాద్, 99897 92247

ఆన్‌లైన్ క్లాసులకు సూపర్‌ప్లాట్‌ఫాం 'డిజిస్క్రీన్'

- విద్యార్థులకు ఆన్‌లైన్ చదువు మరింత సింపుల్
- యాప్ అక్కర్లేదు జస్ట్‌క్లిక్ చాలు • మరింత క్లారిటీతో వీడియో, ఆడియో
- విద్యార్థులకు తరగతి గది అనుభవం • మొబైల్, టాబ్లెట్, ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్, అన్ని గాడ్జెట్స్‌లో... • 2జీ, 3జీ, 5జీ, ఏ నెట్‌వర్క్‌కైనా సపోర్టు

విద్యార్థులు చదువుకునేందుకు కరోనాలాంటి పరిస్థితులు ఏ మాత్రం అడ్డుకాదంటోంది ఈ డిజిటల్ యుగం. ఇంట్లో కూర్చునే.. క్లాస్‌రూమ్‌లోనే ఉన్నట్టు అనుభూతి చెందేలా సరికొత్త టెక్నాలజీతో రూపొందే డిజిస్క్రీన్ వచ్చేసింది. డిజిటల్ క్లాస్‌రూంలో ప్లాట్‌ఫాం. డిజిస్క్రీన్ యాప్ డౌన్‌లోడ్ చేసుకునే అవసరం లేదు. కేవలం డిజిస్క్రీన్ లింకు ఓపెన్‌చేయడం ద్వారానే టీచర్లు చెప్పే పాఠాల్ని విద్యార్థులు వినవచ్చు. చూడవచ్చు. స్కూల్ టీచర్ల నుంచి వచ్చే లింకుని అందుకున్న విద్యార్థులు. మొబైల్, టాబ్లెట్, ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్ ఇలా అందుబాటులో ఉన్న గాడ్జెట్‌లలో ఓపెన్‌చేసి క్లాసులో పాల్గొనవచ్చు.

వరంగల్ నగరానికి చెందిన పబ్బాలస్ ఇన్నోవేషన్ సంస్థ రూపొందించిన డిజిస్క్రీన్‌లో పలు ఫీచర్స్ అటు ఉపాధ్యాయులకు ఇటు విద్యార్థులకు ఎంతో సౌకర్యవంతంగా ఉన్నాయి. ఆడియో, వీడియో ఎంతో క్లారిటీ ఉండటంతో విద్యార్థులు మరింత శ్రద్ధగా ఈ డిజిటల్ క్లాసులను ఆస్వాదిస్తారు. ఇక ఈ ప్లాట్‌ఫాంలో ఉండే వైట్‌బోర్డు. క్లాస్‌రూమ్‌ల్లోని బ్లాక్‌బోర్డు లోటును భర్తీ చేస్తుంది. అందువల్ల ఉపాధ్యాయుడు ఈ స్క్రీన్ ద్వారా పాఠాలను నేరుగా వివరించవచ్చు.

తరగతి గది

అనభవాన్ని విద్యార్థులకు గుర్తుకు తెచ్చేలా ఈ డిజిస్క్రీన్‌కు రూపకల్పన చేశారు. యాక్టివ్ స్పీకర్ వ్యూ ఆప్షన్ మాట్లాడుతున్న వ్యక్తిని హైలైట్ చేస్తుంది. ఈ ఆన్‌లైన్ బోధన సమయంలో ఎవరైనా సందేహం ఉన్న విద్యార్థి చేయి ఎత్తితే వారిని గుర్తించే ఏర్పాటు కూడా ఉంది. ఈ డిజి క్లాసురూం పాఠాలను సురక్షితంగా రికార్డు చేసుకొవచ్చు. టీచర్ చూపించాలనుకున్న యూట్యూబ్ వీడియోలను కూడా డిజిస్క్రీన్‌పై చూపించి విద్యార్థులకు వివరించవచ్చు. డిజిస్క్రీన్ ద్వారా యూట్యూబ్‌లో లైవ్ స్ట్రీమింగ్ చేసుకోవచ్చు. మల్టీయూజర్ స్ట్రీ మింగ్ చేసుకునే అవకాశం కూడా ఉంది. స్క్రీన్‌షేరింగ్ ఆప్షన్ కూడా ఉండటంతో విద్యార్థులు ఎలాంటి కన్ఫ్యూజన్‌కు గురికారు. ఏది ఏమైనా డిజిస్క్రీన్ తరం విద్యార్థుల చదువుకు వరంగా మారింది.

ప్రతీవిద్యార్థికి..

ఆర్థిక, లింగ, భౌగోళిక ప్రదేశాలు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ విద్య ప్రాథమిక హక్కు.. ఇది అవసరమని మేం భావిస్తున్నాం. ప్రస్తుత పరిస్థితులకు

అనుకూలంగా మేము పబ్బాస్ ఇన్నోవేషన్ నుంచి డిజిస్క్రీన్‌ను ఆవిష్కరిస్తున్నాం. ఆన్ లైన్ విద్య అంటేనే భయపడే పరిస్థితి ప్రస్తుతం ఉంది. ఇలాంటి సమయంలో టీచర్ల కోసం, విద్యార్థుల కోసం డిజిస్క్రీన్‌ను చాలా సులువుగా వాడుకునేందుకు వీలుగా రూపొందించాం. ప్రతి స్కూల్‌కి, ప్రతి విద్యార్థికి డిజిస్క్రీన్ అనేది చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

- భాను లక్ష్మణ్ పబ్బా, పబ్బాస్ గ్రూప్ ఫౌండర్

యూజ్, వాష్ రిపీట్



ఇంట్లో, బయట ఎక్కడ ఏ ఈవెంట్ లేదా ఫంక్షన్ జరిగినా గుట్టగుట్టలుగా చెత్తపారబోస్తాం. డిస్పోజబుల్ ఐటమ్స్ ప్రతీచోట పారవేస్తుంటాం. అవి బయోడీగ్రేడబుల్ అయితే పర్వాలేదు కానీ అలా జరగదు. ఆ చెత్తా చెదారంలో ప్లాస్టిక్ వస్తువులే అనేకం. అవి అంత ఆశామాషీగా నశించవు. వందల సంవత్సరాలు భూమిలో నిక్షిప్తం అవుతాయి. పర్యావరణానికి హానికలుగజేస్తాయి. ఇది ప్రపంచానికే సవాల్‌గా మారింది. ఈ ఆలోచన నిదర్శనా సైకియాదాస్ మనసును కలిచివేసింది. హైద్రాబాద్‌కు చెందిన ఆమె రాత్రింబవళ్లు ఇదే విషయమై ఆలోచించసాగింది. తన ఆలోచనలతో ఏకీభవించిన మరో ముగ్గురి సాయంతో బర్తన్‌ఘర్(టిబిసి) అనే సంస్థను స్థాపించింది.

''నేను ఏ పార్టీకి వెళ్లినా ఎంజాయ్ చేసేదాన్ని కాదు. ఒకే ఆలోచన ఉండేది. డస్ట్‌బిన్స్ అన్నీ నిండిపోవడంతో ఇదంతా ఎక్కడికి వెళుతుంది అనే ఆలోచించేదాన్ని. గత సంవత్సరం ఫిబ్రవరిలో టిబిసిని ప్రారంభించాను. రియూజెబుల్ స్టీల్ ప్లేట్స్, కట్లరీని రెంట్‌కి ఇచ్చేదాన్ని. భావసారూప్యతకలిగిన సుబ్రమణియమ్, రీనాజార్జి, సుశోమానాగరాజ్‌తో కల్సి ఈ సంస్థను స్థాపించడానికి అదే కారణం అని ఆమె వివరించింది.

ఈవెంట్స్ జరుగుతున్నప్పుడు ప్రజలు ఆప్షన్స్‌లలో ప్లాస్టిక్ ప్లేట్స్ మొదటిస్థానంలో ఉంది. ఎందుకంటే ప్లాస్టిక్ ప్లేట్స్ అత్యంత చౌక. ఉపయోగించడానికి అవి కన్వీయెంట్‌గా ఉంటాయి. అంతేకాదు పారవేసినా పెద్దనష్టం ఉండదు. అయితే దీనివల్ల వారికి ఆర్థికంగా పెద్దనష్టమేమిఉండకపోవచ్చు. కానీ పర్యావరణానికి పెద్దలాస్ అని ఆమె చెబుతారు. మేం అప్పుడే నిర్ణయించుకున్నాం. ప్లాస్టిక్ ప్లేట్ల మాదిరిగానే ఉన్న మళ్లీ మళ్లీ ఉపయోగించే స్టీల్ పాత్రలు అతితక్కువధరకే రెంట్‌కు ఇస్తున్నాం. స్టీల్ పాత్రలతో పాటు హెల్పర్స్‌ను అందిస్తాం. వాళ్లంతా ఈవెంట్ ముగియగానే శుభ్రపరిచేపనిలో ఉంటారని నిదర్శన వివరించారు.

ఈ కాన్సెప్ట్ కొత్తేమికాకపోవచ్చు. కానీ అటువంటి సంస్థలు బెంగళూరు, ఢిల్లీలో ఉన్నాయి. వాళ్లు తమ స్వంత ఈవెంట్స్‌లో కూడా రెంట్‌కి ఇస్తుంటాయి. అరణ్యఅగ్రికల్చర్ ఆల్టర్‌నేటివ్స్ అనే ఎన్జీవో సంస్థ 2018లో నిర్వహించిన పెర్మాకల్చర్ కోర్సుకు ఆమె హాజరయ్యింది. ఈ కోర్సు తర్వాత ఆమె జీవనగమనంలో మార్పొచ్చేసింది.

''కోర్సు పూర్తి చేసినతర్వాత నేను కొన్ని కీలకనిర్ణయాలు తీసుకున్నాను. బ్యాడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌ను కళ్లారా చూశాను. బర్తన్‌కంపెనీ ద్వారా మార్పు తీసుకురావాలనుకున్నాను'' అని నిదర్శన వెల్లడించారు.

''నేను నివసించే గేటెడ్ కమ్యూనిటీలో పర్యావరణ స్పృహ కాస్తా ఎక్కువే. వాట్సాప్‌గ్రూప్‌లో నా ఆలోచనలను వారితో పంచుకున్నాను. నాకు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. సమాజంలోని వ్యక్తులు డబ్బును సమకూర్చడానికి సిద్ధంగా ఉండటమే కాకుండా వేస్ట్ వెంచర్స్ ఇండియా వంటి సంస్థలు ఈ కార్యక్రమానికి ఆర్థిక చేయూతనివ్వడానికి ముందుకు వచ్చింది. తొలుత గేటెడ్ కమ్యూనిటీలో ఉన్న ఐటిప్రొఫెషనల్ అయిన మధుమిత సుబ్రమణియమ్ నాతో చేతులు కలిపారు. తర్వాత పొరుగు గేటెడ్ కమ్యూనిటీలో ఉన్న రీనా, సుశోమా నాతో ఏకీభవించారు ''అని నిదర్శన వివరించారు.

ప్రారంభంలో టిబిసి 50 మంది లోపు హాజరయ్యే చిన్న ఫంక్షన్స్‌కు హాజరయ్యే వాళ్లం. రానురాను 2వేల మందికిపైగా హాజరయ్యే ఈవెంట్స్‌కు సహకరించాం. భారతీయ సాంప్రదాయంలో ప్లాస్టిక్ ప్లేట్స్‌కు తావులేదు. మేం వారికి అర్థమయ్యేలా మా కాన్సెప్ట్ వివరించేవాళ్లం. వాళ్లు కూడా కన్విన్స్ అయ్యేవాళ్లు. ప్రజల్లో చైతన్యరగిలిస్తే ప్లాస్టిక్ ప్లేట్లను ఎవ్వరూ వాడరు'' అని ఆమె వివరించారు.

''ఎక్కువ సంఖ్యలో అతిథులు ఉన్న ఈవెంట్స్‌లో సహజంగానే ఎక్కువ సంఖ్యలో స్టీల్ ప్లేట్స్ వాడేవాళ్లం. వాటిని శుభ్రపరచడం తలకు మించినభారంగా ఫీలయ్యేవారు. మా కాన్సెప్ట్‌కు సమాజం నుంచి వ్యతిరేకత వచ్చింది. దీంతో ఆన్‌సైట్ కంపోస్టింగ్ షరతుతో బయోడిగ్రేడబుల్ ప్లేట్లను పరిచయం చేశాం'' అని నిదర్శన అన్నారు. మధుమిత ఈ శీఘ్ర ఆలోచన ప్రశంసించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే బయోడీగ్రేడబుల్ ఉత్పత్తులకు డిమాండ్ బాగా ఉంది.